# శక్తి యొక్క

# కార్యనిర్వాహణపు నేర్పు

# (1:19-23)

పని చేసే సరాసరి కుటుంబానికి కారు లభ్యమయ్యేలా చేయాలని హెన్రీ ఫోర్డ్ కలలు కన్నాడు. ధనవంతుని ఆట వస్తువుకంటె మించినదై అది ఉండేలా అతడు కోరాడు. దీని సాధించడానికి గాను, కార్లను అత్యధికంగా ఉత్పత్తి చేసే కార్యనిర్వాహణా నేర్పును అతడు అమలు చేశాడు. ధరలు బాగా తగ్గిపోయి న్యాయమైన వెలకు అమ్మబడే పద్ధతులను అతడు అనుసరించాడు. అతని కార్యనిర్వాహణపు నేర్పు కార్లను తయారు చేసే పద్ధతిలోనే విప్లవాన్ని తెచ్చింది.

ఒక పనిని వృద్ధి చేయ పూనుకొనడంలోనే గాని, "ఒక" ప్రత్యేకమైన తరగతిలో అగ్రగణ్యత సంపాదించడంలోనేగాని, లేక ఒక యింటిని కొనడంలోనేగాని – మన గమ్యాలను చేరడానికి ఆయా కార్యనిర్వాహణ నేర్పును ఉపయోగిస్తాం. మన నేర్పులలో కొన్ని పని చేస్తాయి. కొన్ని విఫలమౌతాయి.

బైబిలు కార్యనిర్వాహణ నేర్పుతో కూడిన గ్రంథమైయుంది. జీవితాన్ని ఎదుర్కొనడంలో ప్రజలు ఉపయోగించగల ఆయా ఏర్పాట్లను అది తెలుపుతుంది. ఏది పని చేస్తుందో, ఏది పని చేయదో కూడా అది చూపుతుంది. కుటుంబము, పని, స్నేహము, వివాహము వంటి వాటి విషయంలో మనుష్యులు అనుసరించిన ఆయా విధానాలను బైబిలు తెలుపుతుంది. ప్రాథమికంగా, దేవునితో బాంధవ్యాన్ని నెలకొల్పుకొనడానికి, దేవునికి లోబడడానికి, దేవుని సేవించడానికి గాను జరిగించే కార్యాలను అది తెలియజేస్తుంది. లేఖనాలకు అనుగుణంగా నిలిచియుండే ఒక సూత్రం ఏదంటే: ఆయన పనిని జరిగించడానికి, దేవుని ప్రజలు తన శక్తియందు కాక, దేవుని శక్తియందు నమ్మిక ఉంచుతారు.

యెరికోను పట్టుకున్న రికార్డును గూర్చి ఆలోచించు. ప్రాకారములుగల పట్టణంమీద ఏ యితర సైన్యం దండెత్తినట్టుగాక, దేవుని శక్తిమీద నమ్మికయుంచి ఆ పట్టణం చుట్టు ఏడు సార్లు తిరగాలని ఎవరు ఆలోచించియుంటారు? అది దేవుని యుద్ధ పన్నాగం.

వేలకొలది మంది ఆయుధ ధారులైన శత్రు సైనికులను ఎదిరించడానికి గాను, 32,000 మంది యుద్ధ వీరులనుండి 300 మందికి ఏ సైన్యాధిపతి తగ్గింపగోరతాడు? దేవుడు గిద్యోనుకు ఆ యుద్ధ నైపుణ్యాన్ని ప్రసాదించాడు – దేవుని శక్తి మీద నమ్మికయుంచి

జరిగించే యుద్ధ నైపుణ్యమది.

ఆయన పనిని జరిగించడానికి ఆయన ప్రజలు ఆయన శక్తిమీద నమ్మిక ఉంచాలని దేవుడు ఎదురు చూస్తాడు. మనం లేఖనాలు చదువుతూ ఉండగా, ప్రాథమికమైన ఈ యుద్ధ నైపుణ్యం యొక్క ఉదాహరణలు ఒకదాని వెంట మరి ఒకటి కన్పిస్తునే ఉంటాయి.

దేవుడు మారనివాడు. తన ప్రజలు తన శక్తియందు నమ్మిక యింకను ఉంచవలసిందిగా ఆయన కోరుతున్నాడు. మన లేఖన భాగమందలి పాఠం అదే. సంఘం అనుసరించవలసిన ప్రాథమిక యుద్ధ పన్నాగాన్ని గూర్చి అది తెలుపుతుంది. ప్రభువు యొక్క పనిని మన సొంత శక్తిచేత జరిగిస్తామా? లేక దేవుని శక్తిచేత జరిగిస్తామా?

ఏదియెలాగున్నా, పౌలు యిలా వ్రాశాడు:

> మరియు మీ మనోనేత్రములు వెలిగింపబడినందున, ఆయన మిమ్మును పిలిచిన పిలుపువల్లనైన నిరీక్షణ యెట్టిదో, పరిశుద్ధులలో ఆయన స్వాస్థ్యము యొక్క మహిమైశ్వర్యమెట్టిదో, ఆయన క్రీస్తునందు వినియోగపరచిన బలాతిశయమునుబట్టి విశ్వసించు మనయందు ఆయన చూపుచున్న తన శక్తియొక్క అపరిమితమైన మహాత్మ్యమెట్టిదో, మీరు తెలిసికొనవలెనని, మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క దేవుడైన మహిమ స్వరూపియగు తండ్రి, తన్ను తెలిసికొనుటయందు మీకు జ్ఞానమును ప్రత్యక్షతయునుగల మనస్సు అనుగ్రహించునట్లు, నేను నా ప్రార్థనలయందు మిమ్మును గూర్చి విజ్ఞాపన చేయుచున్నాను. ఆయన ఆ బలాతిశముచేత క్రీస్తును మృతులలోనుండి లేపి, సమస్తమైన ఆధిపత్యముకంటెను అధికారముకంటెను శక్తికంటెను ప్రభుత్వము కంటెను, ఈ యుగమునందుమాత్రమే గాక రాబోవు యుగమునందును పేరుపొందిన ప్రతి నామముకంటెను, ఎంతో హెచ్చుగా పరలోకమునందు ఆయనను తన కుడిపార్శ్వమున కూర్చుండబెట్టుకొనియున్నాడు. మరియు సమస్తమును ఆయన పాదముల క్రింద ఉంచి, సమస్తముపైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను. ఆ సంఘము ఆయన శరీరము; సమస్తమును పూర్తిగా నింపుచున్న వాని సంపూర్ణతయై యున్నది (1:17-23).

17వ వచనంతో ఆరంభించి, మూడు అదృశ్యమైన నిజాలను ఎఫెసీలోని *ekklesia* (సంఘము) గ్రహింప వస్తారని పౌలు ప్రార్థించాడు: (1) వారికి మాత్రమే చెందిన ఏకైక నిరీక్షణ (2) వారికి అనుగ్రహింపబడే దేవుని స్వాస్థ్యం, మరియు (3) దేనితో వారు పని జరిగించాలో ఆ దేవుని శక్తి.

క్రీస్తునందు సాధ్యమైనంత అధికమైన శక్తితో మనం సంబంధం కలిగి ఉంటామనే విషయాన్ని నొక్కి చెప్పడానికి "శక్తి" అనేదానికి పలు విధములైన పదాలను పౌలు వినియోగించాడు. పోల్చజాలని తన గొప్ప శక్తిచే ప్రతి స్థానిక సంఘం పని జరిగించాలనేది దేవుని కోరికయై ఉంది.

స్థానిక సంఘాలు కార్యక్రమాలను ఉపయోగించుకోవచ్చు. జీవిత పరిస్థితులతో పనులు జరిగించేటప్పుడు ఉపదేశించడానికి, నిర్వహణకు నవీన పద్ధతులను మనం వాడుకోవచ్చు. స్థానిక సంఘ సంబంధమైన కార్యకలాపాలలో – ఎలా ఉపదేశించాలి, బైబిలు ఎలా పఠించాలి, ఆత్మ గౌరవాన్ని ఎలా మెరుగుపరచుకోవాలి, వివాహ జీవితాలను ఎలా ఫలభరితం చేసికోవాలి, శ్రేష్ఠమైన తల్లిదండ్రులుగా ఎలా దిద్దబడాలి అనే అనేక కార్యాలలో మనం ప్రజలకు సహాయం చేయవచ్చు. ఇవన్నీ జరిగిస్తూ కూడ, దేవుని

ప్రజల కొరకైన ప్రాథమిక కార్యనిర్వహణకు నైపుణ్యాన్ని – దేవుని శక్తిచే జరిగించకుండ – తప్పిపోవచ్చు. ఈ అవసరతను మనం చూడగలిగేలా మన లేఖన భాగపు మాటల్లో ఆయన మనకు సహాయం చేయ యత్నిస్తున్నాడు.

## తన శక్తియందలి మన నమ్మికను దేవుడు వృద్ధి చేస్తున్నాడు

దేవుని శక్తిని తెలిసికోవాలని, దానిలో పాలుపొందాలని, మరియు దానిచే నడిపింపబడాలని పౌలు ఎఫెసీలోని *ekklesia* కొరకు ప్రార్థించాడు. దేవుని శక్తియొక్క మూడు ప్రబలమైన ప్రదర్శనలను అపొస్తలుడు ప్రస్తావించాడు. ఆ శక్తినుండి మేలు పొందడానికి గాను ఏమి కావాలో దాన్ని జరిగించడానికి అవి మనలను ప్రోత్సహిస్తాయి.

(1) **క్రీస్తు మృతులలోనుండి లేపబడడం** (1:20). సిలువ దేవుని ప్రేమ యొక్క మహా గొప్ప ప్రదర్శననిస్తుంది; క్రీస్తు పునరుత్థానము ఆయన శక్తి యొక్క చిట్టచివరి ప్రదర్శనను మనకు ప్రసాదిస్తుంది. ఆ దైవిక శక్తి యొక్క ప్రదర్శన ఈ పాటలోని మాటలు మనకు జ్ఞాపకం చేస్తాయి:

> ఆ దినమున సమాధి వద్ద ఒక్క మాటయు వినబడలేదు,
> వారు సమాధిని కాయుచుండ సైనికులు కాళ్లు ఈడ్చుకొని నడిచేవి మాత్రమే.
> ఒక రోజు, రెండు రోజులు, మూడు రోజులు గడిచాయి,
> యేసు తన చివరి ఊపిరి పీల్చియుండవచ్చునా?
>
> ఆయన తండ్రి ఆయనను విడిచిపెట్టియుండవచ్చునా
> తన కుమారునివైపు వీపును త్రిప్ప, మన పాపములను తృణీకరించి.
> "కేవలం అతని మరచిపో, అతడు చనిపోయాడని" నరకమంతా గుసగుసమని
> ఉండవచ్చు.
> అప్పుడు తండ్రి తన కుమారునివైపు చూచి యిలా అన్నాడు,
>
> "నా ప్రేమా, మేల్కొనుము! నా ప్రేమా మేల్కొనుము!
> సమాధి నిన్నెన్నటికిని బంధించి ఉంచలేదు.
> ఇకను మరణపు ముల్లు లేదు, ఇకను వేదనయే లేదు
> నా ప్రేమా, మేల్కొనుము, మేల్కొనుము."[1]

యేసు లేచాడు. సమాధిలోనికి దూసుకొనిపోయిన శక్తిని సమాధిలోనుండి నిత్య జీవాన్ని తేజరిల్లజేసిన మహా ధ్వనిని గూర్చి ఆలోచించు. దేవునికి మాత్రమే ఆలాటి శక్తి ఉంటుంది. అది లేకుండానే మనం కొనసాగాలనుకొనడం ఎంత బుద్ధిహీనతయై ఉంటుంది!

(2) **క్రీస్తు అత్యున్నత స్థాయికి హెచ్చింపబడడం**. కేవలం పునరుత్థానంలో మాత్రమే గాక, తిరిగి క్రీస్తును హెచ్చించడంలో కూడా దేవుడు తన శక్తిని ప్రదర్శించాడు. "సమస్తమైన ఆధిపత్యముకంటెను అధికారముకంటెను శక్తికంటెను ప్రభుత్వముకంటెను, ఈ యుగము నందుమాత్రమే గాక రాబోవు యుగమందును పేరుపొందిన ప్రతి నామముకంటెను,

ఎంతో హెచ్చుగా పరలోకమునందు ఆయనను తన కుడిపార్శ్వమున కూర్చుండబెట్టుకొని యున్నాడు" (1:20, 21).

"యేసు ప్రభువు" అని మనం కూడి పాడినప్పుడు మనం సత్యాన్ని గానం చేస్తున్నాం. ఆయన ప్రభువు. అన్ని నామముల కంటెను పై నామము ఆయనకు యివ్వబడింది. అది దూతలదేగాని, అపవాది సంబంధమైనదే గాని, లేక నరునిదేగాని – యోచింపగల ఏ శక్తియు లేక అధికారమును ప్రభువైన యేసుక్రీస్తు యొక్క అధికారంతో పోల్చదగింది కాదు. దానియందు నమ్మికయుంచుటయందు తీవ్రత కలిగియుండేలా ఆయన శక్తి మనకు పిలుపునిస్తుంది. ఆయన జనులు తన శక్తియందు నడుచునప్పుడు, సింహాసనాసీనుడైనవానిని అది ఘనపరచుతుంది.

(3) **సంఘము పట్ల క్రీస్తు యొక్క ఆధిపత్యం.** 22వ వచనం యిలా అంటుంది: "మరియు సమస్తమును ఆయన పాదములక్రింద ఉంచి, సమస్తముపైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను." భౌతిక సంబంధమైన పరిధికిని, ఆత్మ సంబంధమైన పరిధికిని – రెండింటికిని సర్వాధిపతియైన ప్రభువుగా దేవుని శక్తి యేసును చేసింది. "పరలోమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నద"ని ప్రభువైన యేసు చెప్పాడు (మత్తయి 28:18).

ఆయన అందరికి ప్రభువైయున్నాడు. యేసును దేవుడు ప్రభువులకు ప్రభువుగా చేయడం మాత్రమేగాక, "సమస్తముపైని ఆయనను సంఘమునకు శిరస్సుగా" కూడా నియమించాడు. అంటే, తండ్రియైన దేవుడు ప్రభువైన యేసుకు సంఘం యొక్క మహిమనంతటిని ఇచ్చియున్నాడు. సంఘం యొక్క ప్రయోజనం కొరకు క్రీస్తు ఏలుబడి చేస్తున్నాడు. సంఘాన్ని ఏమిగా రూపింపబడాలని దేవుడు కోరుకున్నాడో, అదంతా అయ్యేలా చూడడానికి క్రీస్తు సింహాసనముపై ఆసీనుడైయున్నాడు. దేవుని శక్తియందు అత్యధికంగా నమ్మికయుంచు దిశగా స్థానిక సంఘం కదలాలనేదానికి యిక్కడ మరో బలమైన కారణముంది – ఎందుకంటె ప్రభువైన యేసు తానే సంఘమునకు యివ్వబడ్డాడు.

పునరుత్థానము, హెచ్చింపజేయడం, మరియు ప్రభువు యొక్క సర్వాధిపత్యం ద్వారా దేవుని శక్తియందు మన నమ్మికను దేవుడు నిర్మిస్తున్నాడు.

## తన శక్తియందు పాల్గొన దేవుడు
## మనలను ఆహ్వానిస్తున్నాడు

బైబిల్లోనుండి వచ్చేవాటిలో మరి ఒక కార్యనిర్వాహకపు నేర్పు ఏదంటే: ఆయన ప్రజలు తమ శక్తియందు గాక, ఆయన శక్తియందు నమ్మిక ఉంచాలని దేవుడు కోరుతున్నాడు. స్థానిక సంఘాలకు వర్తింపజేయడంలో, తన శక్తివలన ఆయన మనలను నడిపింపగోరుతూ, తన శక్తిలో మనం పాల్గొనాలని ఆహ్వానిస్తున్నాడు.

స్థానిక సంఘం తన శక్తికి దృశ్యమైన ముఖ వైఖరియై ఉండాలి, ఆయన ప్రసన్నత యొక్క దృశ్యమైన ముఖ వైఖరియై ఉండాలి, ప్రభువైన యేసు యొక్క దృశ్యమైన ముఖ వైఖరియై ఉండాలి. దేవుని రాజ్యం యొక్క అనుభూతి, దాన్ని ఎదుర్కొనే చోటును స్థానిక

సంఘం ప్రజలకు యివ్వవలసి ఉంటుంది.

1:22, 23లో పౌలు సంఘాన్ని గూర్చి ఏమి చెప్పాడో గమనించు: “సమస్తముపైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను. ఆ సంఘము ఆయన శరీరము, సమస్తమును పూర్తిగా నింపుచున్నవాని సంపూర్ణతయై యున్నది.” ఈ వచనాలలో సంఘాన్ని గూర్చిన రెండు సత్యాలు యిమిడియున్నాయి.

(1) మనము **“ఆయన శరీరమైయున్నాం.”** ప్రభువైన యేసుకును స్థానిక సంఘానికిని మధ్య ప్రాముఖ్యమైన ఏకత్వం నిలిచియుంది. మానవ దేహాన్ని గూర్చి ఆలోచించు. దానికి అనేక భాగాలున్నాయి – చేతులు, కాళ్లు, చెవులు, ఊపిరితిత్తులు వగైరాలున్నాయి. వాటిలో ప్రతి భాగమును ప్రాముఖ్యమైనదే. ప్రతి అవయవము పని చేసినప్పుడు శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. శిరస్సు, హృదయం, చేతులు, మరియు అంతరంగపు అవయవాలు పని చేయడంవలన ప్రాణం – పరామర్శ చేయబడుతుంది.

సంఘం కొరకైన ప్రభువైన యేసు యొక్క ఏర్పాటును అట్టిదే. ఈ సత్యాన్ని పోగొట్టుకొనవద్దు. ఒక సంస్థవలె కాకుండ సంఘము శరీరంగా పని చేసినప్పుడు అది దేవుని శక్తిని పనిలో పెడుతుంది. 59వ పేజీలోని చార్టులో చూపించబడినట్టు – శరీరంగా సంఘం, సంస్థగా సంఘం అనేవాటి మధ్యగల తారతమ్యాన్ని గమనించు.

సంఘము ఒక సంస్థ అనే దానికిని, సంఘం క్రీస్తు శరీరము అనే దానికిని మధ్య గొప్ప వ్యత్యాసం ఉంది. స్థానిక సంఘాలను అనేక విఫలాలు, సమస్యలు నేడు వేదించడానికి కారణం అవి శరీరాలవలె పని చేయకుండ సంస్థలవలె పని చేయడమే.

(2) మనము, **“సమస్తమును పూర్తిగా నింపుచున్నవాని సంపూర్ణతయై” ఉన్నాం.** అంటే క్రీస్తు ప్రభువు సంఘాన్ని నింపువాడైయున్నాడు. క్రీస్తు శరీరము పని చేయునప్పుడు, యేసుక్రీస్తు యొక్క ముఖ వైఖరిగా అది రూపు దిద్దుకొంటుంది. మొదటి శతాబ్దంలో జరిగినట్టే, అది జరిగినప్పుడు, లోకం దాన్ని గమనిస్తుంది. త్వరలోనే, సంఘం ప్రత్యక్షంగా కన్పిస్తుంది. లోకంలో మరి ఎక్కడా కన్పించనంతగా సంఘంలో కన్పించడం ప్రజలు చూస్తారు – సజీవుడైన ప్రభువు తన ప్రజల ద్వారా శక్తివంతంగా ప్రదర్శింపబడతాడు.

బైబిలుపై అతి శ్రేష్ఠమైన వ్యాఖ్యానం బైబిలే అని చెప్పబడింది. సంఘంగా మన కర్తవ్యమేమైయుండాలో, 4:7–16 తన వెలుగు ప్రచురిస్తుంది – దేవుని శక్తిచే పని చేయబడే నేర్పేమైయుండాలో అది వివరిస్తుంది.

> అయితే మనలో ప్రతివానికిని క్రీస్తు అనుగ్రహించు వరము యొక్క పరిమాణము చొప్పున కృప యియ్యబడెను. అందుచేత ఆయన ఆరోహణమైనప్పుడు, చెరను చెరగా పట్టుకొనిపోయి మనుష్యులకు ఈవులను అనుగ్రహించెనని చెప్పబడియున్నది. … మనమందరము విశ్వాసవిషయములోను దేవుని కుమారునిగూర్చిన జ్ఞాన విషయములోను ఏకత్వముపొంది, సంపూర్ణపురుషులమగువరకు, అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగువరకు, ఆయన ఈలాగు నియమించెను. పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపొస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులనుగాను ఉపదేశకులనుగాను నియమించెను. అందువలన మనమికమీదట పసిపిల్లలమై యుండి,

> మనుష్యుల మాయోపాయము చేత వంచనతోను, తప్పుమార్గమునకు లాగు కుయుక్తితోను, గాలికి కొట్టుకొనిపోవునట్లు, కల్పింపబడిన ప్రతి ఉపదేశమునకు ఇటు అటు కొట్టుకొనిపోవుచు అలలచేత ఎగురగొట్టబడినవారమైనట్లుండక, ప్రేమ గలిగి సత్యము చెప్పుచు క్రీస్తువలె ఉండుటకు, మనమన్ని విషయములలో ఎదుగుదము. ఆయన శిరస్సయియున్నాడు, ఆయననుండి సర్వశరీరము చక్కగా అమర్చబడి, తనలోనున్న ప్రతి అవయవము తన తన పరిమాణము చొప్పున పనిచేయుచుండగా ప్రతి కీలువలన గలిగిన బలముచేత అతుకబడి, ప్రేమయందు తనకు క్షేమాభివృద్ధి కలుగునట్లు శరీరమునకు అభివృద్ధి కలుగజేసికొనుచున్నది.

ఈ సత్యాలను నేరుగా మూడు మార్గాలలో స్థానిక సంఘానికి వర్తింపజేద్దాం: (1) **దేవుని ఆనందింపజేయడానికిని, ఆయన్ను ఘనపరచడానికిని స్థానిక సంఘం ఆయన శక్తివలన నడిపింపబడాలి.** తమ శక్తిమీదకాక, దేవుని ప్రజలు ఎల్లప్పుడు ఆయన శక్తిమీదనే పని చేయాలని దేవుడు నిర్బంధించాడు. (2) **తన శక్తిచేత పని చేయాలంటే, స్థానిక సంఘం శరీరంగా పని చేయవలసి ఉంటుంది.** అలా జరగాలంటే, "ఒకరికొకరు" అనేవాటికి సంబంధించిన ఆజ్ఞలను క్రైస్తవులు అభ్యసించవలసిందిగా యిది పిలుపు నిస్తుంది. (3) **శరీరంగా పని చేయాలంటే, శరీరమనే జీవిత విధానానికి సంఘము అత్యంత ప్రాముఖ్యతను యివ్వవలసియుంటుంది.** *ekklesia* అనేది దేవుని నూతన సాంఘీక క్రమమై ఉంది – సంపూర్ణంగా ఒక నూతన జీవిత విధానం. క్రీస్తు ద్వారా దేవుని శక్తిచేత పని చేసేది శరీరమనే జీవిత విధానమే.

## ముగింపు

రెండవ ప్రపంచ యుద్ధానికి కొంచెం ముందు, టెక్సాస్‌లోని ఇటస్కాలో పాఠశాలలో సంభవించిన అగ్ని ప్రమాదంలో 200కంటె ఎక్కువైన పిల్లల ప్రాణాలు పోయాయి. యుద్ధానంతరం ఆ పట్టణాన్ని పునర్నిర్మాణం చేసి, "లోకంలో అతి మనోహరమైన నీళ్లు చల్లు విధానాన్ని" ఏర్పాటు చేశారు. ఈ ముందు జాగ్రత్తవలన పట్టణమంతా (గత ప్రమాదాలకు విరోధంగా) అభయమియ్యబడింది. యాత్రలను ఏర్పాటు చేసి, నీళ్లు చల్లే ఈ అభివృద్ధి పథకాన్ని జనులకు ప్రదర్శించారు. పట్టణం అభివృద్ధి చెందినకొలది, పాఠశాలకు క్రొత్త బ్రాంచ్ ఏర్పాటు చేయవలసి వచ్చింది. వారు అలా చేసినప్పుడు, దిగ్భ్రమ కలిగించే విషయాన్ని కనుగొన్నారు. స్కూలు తెరిచి, నీళ్లు చల్లే విధానాన్ని ఏర్పాటు చేసి ఏడు సంవత్సరాలు గతించిపోయాయి. క్రొత్త భవనం కట్టినవారు నీళ్లు చిమ్మే విధానాన్ని దానితో కలుపలేదు. (దానికి కనెక్షన్ యివ్వలేదు).

స్థానిక సంఘానికి అలాటి గతి పట్టవచ్చు. నమ్మశక్యం కానంత శక్తిని దేవుడు స్థానిక సంఘాలకు అనుగ్రహిస్తున్నాడు, కొన్ని స్థానిక సంఘాలు ఆ శక్తితో జత చేయబడడం లేదు. తమకు కలిగియున్న దానిని నిలబెట్టుకొనడానికి చేతనైనంత కృషి చేస్తూ, ఆధారాన్ని పోగొట్టుకొనకపోయినా, శరీరములుగా మాత్రం వారు పని చేయడంలేదు. దేవుని విధానంలో వారు కలిసి పనిచేయడం లేదు సరిగదా, దేవుని శక్తిచేత వారు పని చేయడం లేదు.

ఆలాటి స్థానిక సంఘంలో నీవు ఉంటే, నీవేమి చేస్తావ్? సంఘం శరీరంగా పని

చేసేలా దేవుడు దానిని నడిపించేలా ప్రార్థించు, తరువాత యింకా కొంత ఎక్కువ ప్రార్థించు. స్థానిక సంఘ నాయకుల వద్దకు వెళ్లి, సంఘం ఎక్కువగా శరీరంలా ఉంటే చూడాలని ఉందని వారికి చెప్పు. దానిలో నీవు కూడా ఒక భాగమైయుంటానికి సిద్ధంగా ఉన్నట్టు వారికి ఎరుక చేయి. అప్పుడు, ప్రార్థించుతూ, దేవుడు ఏమి చేస్తాడో కనిపెట్టియుండు.

---

సూచనలు

[1]Eddie Carswell, "Arise, My Love," *Glory: Hallal Music*, The Singer's Worship Series (West Monroe, La.: Howard Publishing Co., 1992), 15. Used with permission. © 1987 Mike Clark Music and Lowry Music Co., Inc.

| **శరీరముగా సంఘము** | **సంస్థగా సంఘము** |
|---|---|
| కూడికలు పద్ధతి ప్రకారమైనవి కాదు, వ్యక్తులకు ఉద్దేశించినవి. | కూడికలు పద్ధతిగలవి, ఎవరిని నిర్దేశింపనివి. |
| నాయకులు జనులను ఆరాధన కొరకు సిద్ధపరచుతారు. | ఆత్మలను నడిపించడానికి బదులు నాయకులు ప్రోగ్రాములను నడిపిస్తారు. |
| సభ్యులు ఒకరికొకరు పరిచర్య చేస్తారు. | సభ్యులు కేవలం కార్యక్రమాలకు వస్తారు. |
| దేవుని కృపయందును, జ్ఞానమందును వృద్ధి చెందుట గురియై ఉంటుంది. | సంఖ్యలో అభివృద్ధియే గురి. |
| దైనిక పరస్పర ప్రభావం సహజంగా కలుగుతుంది. | నియమింపబడిన సమయాల్లో హాజరు ప్రాముఖ్యం. |
| ఇతరులకు పరిచర్య చేసేది సభ్యులందరు నేర్చుకుంటారు. | అధికంగా పని చేసే కొద్ది మంది ద్వారా కార్యక్రమాలు సాగిపోతాయి. |
| సభ్యులు ప్రభువును దృశ్యంగా ప్రదర్శిస్తారు. | కేవలం పనులు, నియమింపబడిన కార్యకలాపాలు నెరవేర్చబడతాయి. |
| సభ్యులందరు సన్నిహిత సహవాసంలో ఉంటారు. | ఒకరికొకరు జతకూడడం అనేకులలో జరుగదు, కడపటికి తొలిగిపోతారు. |